ప్రజాజ్యోతి
వరంగల్
ములుగు,మహబూబాబాద్, జనగామ, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ
ఆదివారం 16-11-2025 పేజీలు : 7

కరీంనగర్,నవంబర్ 15 :

మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు చేపట్టి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాల్సిన సీసీఐ (కాటన కార్పొరేషన ఆఫ్ ఇండియా) ఆ కొనుగోళ్ల విషయంలో తిరకాసుపెడుతున్నది. ఎకరాకు ఎంత దిగుబడి వచ్చినా 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు మిగతా దిగబడిని ప్రైవేట్ వ్యాపారులకు మద్దతు ధర రాకున్నా అమ్ముకోవలసిన దుస్థితిని కలిగిస్తున్నది. మద్దతుధర పెద్దగా లాభసాటిగా లేకున్నా కనీస తోడ్పాటుగానైనా ఉంటుందని, సీసీఐ కొనుగోలు చేస్తుండడంతో ప్రైవేట్ వ్యాపారులు మరికొంత ఎక్కువ ధర చెల్లించి పత్తి కొనుగోలు చేస్తారని ఆశించిన రైతులకు ఈ సీజనలో నిరాశే మిగులుతున్నది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని జిన్నింగ్ మిల్లుల యజమానులు తేమ పేరిట కొంత ధర తగ్గిస్తూ రంగు మారిందని మరికొంత కోత విధిస్తూ కనీస మద్దతు ధర కంటే వేయి నుంచి రెండు వేల రూపాయల తక్కువ ధర చెల్లిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు.

మిగతా 7లో...

# పత్తి పంట.. సీసీఐ తంటా



## రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి..

- ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో కాలు విరిగిన ఒక నిరుపేద యువకుడు
- ఇంతవరకు కనికరం లేని ఆర్టీసీ..





పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)

వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దాసరి రవి వరంగల్ నుండి కల్లెడకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుండగా మార్గ మధ్యలో  అకస్మాత్తుగా పలిగిన టైరు పైన ఉన్న సిటులో కుర్చోని ప్రయాణిస్తున్న రవికి బలంగా తగిలి కూడి కాలు విరిగి మూడు చోట్ల సర్జరీ చేశారని బాధితుడు తెలిపారు. గత నెల ఆరవ తేదిన ఈ సంఘటన జరిగిందని సంబందిత ఆర్టిసి అధికారులు, బస్సు యజమాని డ్రైవర్ జరిగిన తప్పిదానికి నష్టపరిహారం చెల్లిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి ఎలాంటి కేసు నమోదు చేయోద్దని వేడుకోని ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడే లేడని వాపోతున్నారు.

మిగతా 6లో...

## లారీ పైనుండి జారిపడి వ్యక్తి మృతి



2 లో..

# లారీ పైనుండి జారిపడి వ్యక్తి మృతి

**పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండల కేంద్రం వ్యవసాయ మార్కెట్ యార్డ్ కి వరంగల్ కరీమాబాదుకు చెందిన లారీ డ్రైవర్ ఎగ్గే మల్లేశం 55 తండ్రి సాయిలు ( కిరాయికి) ఏనుగల్ గ్రామం మారుతి రైస్ ఇండస్ట్రీస్ నుండి పర్వతగిరి మార్కెట్ కి బియ్యం లోడ్ ( దంపింగ్) తీసుకొచ్చి పైన కట్టిన టర్పలిన్ కవర్ ఇప్పేందుకు లారీ పైకి ఎక్కి ప్రమాద వశాత్తు జారిపడి అక్కడికక్కడే మృతి చెందినట్లు హమాలీలు స్థానికులు తెలిపారు. మృతుని భార్య లలిత వివరాలు ఇలా లారీ డ్రైవర్ మరియు ఓనర్ గా పనిచేస్తూ ఉంటాడు ఎపి 29 టి ఏ 9457 నెంబర్ గల లారీ తో వడ్లు ,మొక్కజొన్న ,రైస్ ట్రాన్స్పోర్ట్ చేస్తూ ఉంటాడు. ఏఎంసీ మార్కెట్ యార్డ్ పర్వతగిరిలో అన్లోడ్ చేయుటకు వచ్చి లారీని లోడుతో అక్కడే పెట్టి ఇంటికి వచ్చి తిరిగి 15. 11 .25 రోజు ఉదయం 8 గంటలకు ఇంటి నుండి బయలుదేరి పర్వతగిరి చేరుకొని లారీకి ఉన్న టార్పాలిన్ కవర్ విప్పి మడత పెట్టి లారీ క్యాబిన్ పైన పెట్టే ప్రక్రియలో ప్రమాదవశాత్తు లారీ పై నుండి కింద పడగా తలకు బలమైన గాయమై చెవులు ముక్కు నుండి రక్తస్రావం కాగా అక్కడికక్కడే మృతి చెందారని పర్వతగిరి పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని వారు తెలిపారు.



# 19న జరిగే సిపిఐ ప్రచార జాతా విజయవంతం చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ - హాజరుకానున్న సిపిఐ జాతీయ నాయకులు చాడ**




**భూపాలపల్లి టౌన్,ప్రజాజ్యోతి,నవంబర్ 15**
సిపిఐ 100 సంవత్సరాల ముగింపు సందర్భంగా ఈనెల 19న జిల్లాలో నిర్వహించే సిపిఐ కళాజాతాను విజయవంతం చేయాలని సిపిఐ జిల్లా కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్ పిలుపునిచ్చారు. శనివారం భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఏఐటియుసి కొమురయ్య భవన్లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాజ్ కుమార్ పాల్గొని మాట్లాడుతూ.. సిపిఐ పార్టీ 100 సంవత్సరాల ముగింపు ఉత్సవాలు నవంబర్ 15న ఆదిలాబాద్ జిల్లా జోడేఘాట్ నుండి భద్రాచలం వరకు ప్రచార జాత ప్రారంభమైనట్లు తెలిపారు. ఈ ప్రచార జాతా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ జాతీయ నాయకులు చాడ వెంకటరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేని శంకర్ లు హాజరవుతున్నట్లు తెలిపారు. అందులో భాగంగా ఆదిలాబాద్ మంచిర్యాల, గోదావరిఖని, హుస్నాబాద్ హనుమకొండ మీదుగా ఈనెల 19న సాయంత్రం 4:30 గంటలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ మండలానికి కళాజాత బృందం చేరుకుంటుందని, అదే రోజు 5:30 గంటలకు భూపాలపల్లి జిల్లా కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బహిరంగ సభ ఉంటుందని తెలిపారు. అనంతరం రాత్రి భూపాలపల్లి జిల్లా కేంద్రంలోనే బస చేసి ఉదయం 10 :30 గంటలకు గణపురం నుండి ములుగు జిల్లాకు కళాజాత చేరుకుంటుందని రాజకుమార్ తెలిపారు. కావున జిల్లాలో ఉన్న సిపిఐ పార్టీ శ్రేణులు, అనుబంధ సంఘాల నాయకులు, సింగరేణి కార్మికులు, కూలీలు, రైతులు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని సిపిఐ కళాజాతాను విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

**భారీ బైక్ ర్యాలీ..**
ఈనెల 19న సిపిఐ పార్టీ ముగింపు ఉత్సవాల్లో భాగంగా ప్రచార జాతా లో భాగంగా మంజూరు నగర్ నుండి అంబేద్కర్ సెంటర్ వరకు భారీ బైక్ ర్యాలీ ఉంటుందని కళాజాత అతిథులను మంజూరు నగర్ లో భారీ ఆహ్వానం పలికి పైకి ర్యాలీ ద్వారా భూపాలపల్లి అంబేద్కర్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ నాయకులు మోటపలుకుల రమేష్, సిపిఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా నాయకులు క్యాతరాజు సతీష్, నేరెళ్ల జోసెఫ్ ఎండి. అస్లాం నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# బీసీ ఆక్రోశ సభకు తరలి వెళ్తున్న బీసీ,ఎస్సీ,ఎస్టీ నాయకులు

**భూపాలపల్లిటౌన్,ప్రజా జ్యోతి,నవంబర్ 15 :**
42 శాతం బీసీ రిజర్వేషన్స్ సాధన సమితి రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు కామారెడ్డిలో జరిగే బీసీ ఆక్రోశ సభకు తరలిన వెళ్తున్న భూపాలపల్లి జిల్లా కేంద్రం నుండి బీసీ ఎస్సీ ఎస్టీ జాక్ నాయకులు కొత్తూరు రవీందర్, క్యాతం మహేందర్ మాట్లాడుతూ . గత 78 సంవత్సరాల స్వతంత్ర భారత ప్రయాణంలో దేశ జనాభాలో మెజారిటీ అయిన బీసీలు ప్రతి రంగంలోనూ అణచివేయబడ్డారు. రాజకీయ, ఆర్థిక, విద్యా ,ఉద్యోగ, వ్యాపార రంగాల్లో ఎక్కడ కూడా వారికి జనాభా నిష్పత్తికి సరిపడా ప్రాతినిధ్యం లేదు. రాజకీయంగా చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు లేవు ,అందువల్ల చట్టసభలలో వారి ఉనికి నామ మాత్రమే. ఉద్యోగాలు , విద్యా రంగాల్లో కూడా రిజర్వేషన్లు పూర్తిగా అమలు కావడం లేదు. రాష్ట్రంలో 130 కులాల బీసీ సమూహం రెండు కోట్ల నలభై లక్షల జనాభా ఉండగా ,వారు పొందుతున్న రిజర్వేషన్ కేవలం 29 శాతం మాత్రమే, కేంద్రంలో రిజర్వేషన్లు 1993 నుంచి అమలు కాగా, రాష్ట్రంలో 1972 నుంచి అమలు కావడంతో లక్షలాది బీసీ యువత ఉద్యోగాలు ,విద్యా అవకాశాలు కోల్పోయారు, ఆర్థికంగా వ్యాపార రంగంలో కూడా బీసీల ఉనికి లేనట్లుగానే ఉంది. ఈ పరిస్థితుల్లో బీసీ సమాజం" మా వాటా మాకు కావాలి – మా అధికారం మాకు కావాలి" అనే నినాదంతో మేల్కొని తమ న్యాయబద్ధమైన హక్కుల కోసం యుద్ధం చేయాల్సిన పరిస్థితులు ఏర్పడినవి. హిస్సా ,ఇజ్జత్, హుకుమత్ కొరకు పోరాడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు. 42శాతం రిజర్వేషన్ ను భారత రాజ్యాంగంలోని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చాలనీ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుతానికి డిమాండ్ చేయడం జరిగింది.ఈ సభకు తరలిన వెళ్తున్న నాయకులు ఏ బి ఎస్ ఎఫ్ జిల్లా అధ్యక్షులు గోల్కొండ సురేష్, పుల్ల అశోక్, శీలపాక నాగరాజు, దొమ్మటి రవీందర్, గుండ్ల ఓంకార్, రంజిత్, ఎర్రం రాజ్కుమార్, మట్టేవాడ కుమార్, ముకిడి అశోక్, వంగపండ్ల రాజయ్య యాదవ్, రేణుకుంట్ల మహేష్ ,శిలపాక హరీష్ , బోయిని ప్రసాద్, పుల్ల ప్రభాకర్ పాల్గొన్నారు.



## వండర్ మెమొరీ కిడ్ అవార్డు అందుకున్న ఈశాన్వీ



**భూపాలపల్లి టౌన్, ప్రజాజ్యోతి, నవంబర్ 15**
హైదరాబాద్ లో వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఆధ్వర్యంలో చిల్డ్రన్స్ డే ఇంటర్నేషనల్ అవార్డ్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది జయశంకర్ భూపాలపల్లి జిల్లాకు చెందిన డాక్టర్ భీమగాని స్పందన గోపీచంద్ దంపతుల కుమార్తె ఈశాన్వీ కి వండర్ మెమొరీ కిడ్ అవార్డ్ కు ఎంపికైనారు అనంతరం వారి చేతుల మీదుగా అవార్డు అందుకోవడం జరిగింది ఈ సందర్భంగా ఈశాన్వీ తల్లిదండ్రులు మాట్లాడుతూ హైదరాబాదులో చిల్డ్రన్స్ డే సందర్భంగా వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ ఇంటర్నేషనల్ అవార్డ్స్ కార్యక్రమంలో మా కూతురు ఈశాన్వీ కి వండర్ మెమొరీ కిడ్ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉంది ఇలాగే మరిన్ని ఉన్నతమైన స్థానాలకు ఈశాన్వీ ఎదగాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నాం ఈ అవార్డు ప్రదానం చేసిన వండర్ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ప్రీ ప్రైమరీ తరగతులను పరిశీలించిన ఎంఈఓ శ్రీనివాస్




**రాయపర్తి నవంబర్ 15 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండలములోని ఎంపీపీ ఎస్ కొత్తూరు పాఠశాలలో ప్రీ ప్రైమరీ తరగతుల నిర్వహణ కార్యక్రమాన్ని శనివారం పరిశీలించిన రాయపర్తి మండల విద్యాధికారి వెన్నంపల్లి శ్రీనివాస్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రీ ప్రైమరీ తరగతులను పాఠశాలలో ఎలా నిర్వహిస్తున్నారో, బోధనా విధానం తెలుసుకోవడం కోసం పాఠశాలను సందర్శించి నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనపెలి అనిత టీచర్, అయిత రజని ఆయా, వీళ్ళిద్దరూ ప్రీ ప్రైమరీ కాగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు బిల్లా రాజేంద్రప్రసాద్, కందగట్ల శ్రీనివాస్,చారి,జ్యోతి,సురేఖ, సిఆర్పి చిన్న పెల్లి రాజు పాల్గొన్నారు.

## జామ మస్జిద్ నూతన కమిటీ ఎన్నిక అధ్యక్షునిగా మహమ్మద్ తాజోద్దీన్

**భూపాలపల్లి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**



జయశంకర్ భూపాలపల్లి జిల్లా మహదేవపూర్ మండల కేంద్రంలోని జామా మస్జిద్ లో శనివారం రోజున ముస్లిం సోదరుల ఆధ్వర్యంలో జామా మస్జిద్ నూతన కమిటీని ముస్లిం సోదరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడు మొహమ్మద్ తాజుద్దీన్, ఉపాధ్యక్షుడు యండి ముజాఫర్ ఖాన్, ప్రధాన కార్యదర్శి మీర్జా మినహాజ్ బెగ్, కోశాధికారి మజీద్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కమిటీ జామ మస్జిద్ అభివృద్ధికి కృషి చేస్తామని, తమ ఎన్నికకు సహకరించిన వారికి కృతజ్ఞతలు తెలిపారు.

# చిన్నారిని ఆశీర్వదించిన కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్




**చెన్నారావుపేట నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**
చెన్నారావుపేట మండలంలోని ఉమ్మడి ఎల్లాయగూడెం మాధవ నగర్ నెంబర్ 2 కాలనీకి చెందిన యువజన కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు సౌరబ్ రసజ్ఞ -సాంబరాజు దంపతుల కుమార్తె లిఖిత మొదటి జన్మదిన వేడుకల్లో పాల్గొని చిన్నారిని కాంగ్రెస్ మాజీ మండల అధ్యక్షుడు భూక్య గోపాల్ నాయక్ ఆశీర్వదించారు.. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నన్నెబోయిన రమేష్ యాదవ్ బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు భూక్య సురేష్ యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు రూపిక శ్రవణ్ కుమార్ చెన్నారావుపేట అక్కల్ చెడ గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కంది నారాయణ రెడ్డి పులిశెరు రాజేందర్ మాజీ ఉప సర్పంచ్ బాణోత్ వీరన్న నాయక్ గ్రామ వర్కింగ్ ప్రెసిడెంట్ మగ్గిడి సాంబయ్య గుగులోత్ నాని బాలక్రిష్ణ బాలు నాయక్ రవి నాయక్ కాలేపక ఎల్లస్వామి హరీష్ దాసరి రాజు మంచాల గణేష్ కారు రమేష్ మంచాల హరినాథ్ ప్రసన్న కుమార్ గ్రామ కాంగ్రెస్ నాయకులు యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# గొర్ల మేకల పెంపకం దారుల జిల్లా మహాసభను జయప్రదం చేయాలి

**పాలకుర్తి నవంబరు 15 ప్రజా జ్యోతి**
ఈనెల30 న నిర్వ హించే గొర్ల మేకల పెంపకం దారుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా గౌరవ అధ్యక్షులు నకీర్తి యాకయ్య, కార్యదర్శి సాదం రమేష్ తెలిపారు. శనివారం మండల కేంద్రంలో మండల అధ్యక్షులు బైకాని ఐలేష్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశానికి ముఖ్య అతిథులుగా జిల్లా గౌరవ అధ్యక్షులు నకీర్తి యాకయ్య, జిల్లా కార్యదర్శి సాదం రమేష్ పాల్గొని మాట్లాడుతూ గోర్ల మేకలు పెంపకం దారులు గోర్ల మేకలు మేపడానికి కాళి భూములు కంచెలు లేక ఇబ్బందులు పడుతున్నారని, గోర్లు మేకలు పెంపడానికి ప్రభుత్వ పోడు భూములు ఇప్పించాలని ప్రభుత్వానికి తెలపడానికి గొర్ల మేకల పెంపదారుల అభివృద్ధికి జిల్లా మూడో మహాసభను జిల్లా కేంద్రంలోని కామాక్షి ఫంక్షన్ హాల్ లో నిర్వహించే మహాసభకు



వివిధ గ్రామాల నుండి గొర్ల మేకల పెంపకం దారులు ( గొల్ల కురుమలు) అధిక సంఖ్యలో తరలివచ్చి మన సమస్యల పరిష్కారానికి మహాసభలు జయప్రదం చేయాలని తెలిపారు.ఈ కార్య క్రమంలో మండల కార్య దర్శి జిట్టబోయిన రమేష్, కొంగారి ఐలయ్య, బెల్లి యుగంధర్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో జెండా ఎగురవేద్దాం

## ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి




**వరంగల్, నవంబర్ 15 (ప్రజాజ్యోతి):**
గ్రేటర్ వరంగల్ ఎన్నికల్లో ఫార్వర్డ్ బ్లాక్ సింహం జెండా ఎగురవేద్దామని ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యదర్శి తేజ్ దీప్ రెడ్డి పిలుపునిచ్చారు. ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ (ఏ ఐ ఎఫ్ బి ) వరంగల్ ఉమ్మడి జిల్లా కొత్త కార్యాలయాన్ని ఎల్లంబజార్‌లో ఘనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఏ.ఐ.ఎఫ్.బి రాష్ట్ర కార్యదర్శి కోమటిరెడ్డి తేజ్ దీప్ రెడ్డి నూతన కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలు పూర్తైనా, ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలలో చాలా వరకు అమలుకాలేదని రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఆయన తీవ్రంగా విమర్శించారు. ప్రతి సంవత్సరం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి లక్షల కోట్లు విడుదలైనా అవి కేవలం ప్రకటనల దశలోనే ఉండిపోయాయని, గ్రేటర్ వరంగల్ అభివృద్ధి మాత్రం తక్కువ స్థాయిలోనే కొనసాగుతోందని అన్నారు. వర్షాకాలంలో నగర రోడ్లు నీట మునిగిపోవడం, వర్షపు నీరు వీధుల్లో నిల్వ ఉండడం, స్థానిక ప్రజాప్రతినిధుల నిర్లక్ష్యం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాబోయే గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ పార్టీలకు బదులుగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ స్థాపించిన ఫార్వర్డ్ బ్లాక్ పార్టీనే నిజమైన ప్రత్యామ్నాయ శక్తిగా ప్రజలు ఆశీర్వదించాలని తేజ్ దీప్ రెడ్డి పిలుపునిచ్చారు. అధిక డివిజన్లలో ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ సింహం జెండా ఎగురవేయడం ఖాయమని ఆయన నమ్మకంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫార్వర్డ్ బ్లాక్ నాయకులు హకీమ్ నవీద్, రోహిత్, సిద్దిక్, సోహెల్, ప్రదీప్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# తాటి చెట్టు పై నుంచి పడి గీతా కార్మికునికి తీవ్ర గాయాలు

**రేగొండ ప్రజాజ్యోతి నవంబర్15**
రేగొండ మండల కేంద్రానికి చెందిన బండి ఆగయ్య గౌడ్ అను గీతా కార్మికుడు శనివారం సాయంత్రం తాటి చెట్టు ఎక్కే అందుకు వెళ్లి ప్రమాదవశాత్తు మోకు జారీ కింద పడడంతో తీవ్ర గాయాలు తగిలాయి.వివరాల ప్రకారం.. బండి ఆగయ్య గౌడ్ వృత్తిలో భాగంగా సాయంత్రం ఐదు గంటల ప్రాంతంలో తాటి



వనంలో ఉన్న చెట్టు ఎక్కుతుండగా కాలు మోకు, గుజి జారి ఒక్కసారిగా కింద పడడంతో ఆగయ్యకు తలభాగానికి, కాళ్లు చేతులకు తీవ్ర గాయాలు తగిలి పడి ఉండడంతో తోటి గీతా కార్మికులు సంఘటన స్థలం చేరుకొని బాధితున్ని పరకాల లోని ప్రైవేట్ ఆస్పత్రికి తరలించి చికిత్స చేస్తున్నట్లు కుటుంబ సభ్యులు, గీతా కార్మికులు తెలిపారు. కార్మికుడు ఆగయ్యకు ప్రమాదంలో తల కాళ్లు చేతులతో పాటు నడుము భాగంలో బలమైన దెబ్బలు తగిలినట్లు తోటి గీతా కార్మికులు తెలిపారు. ఆగయ్య ప్రమాద విషయాన్ని తెలుసుకున్న స్థానిక మాజీ ఎంపీటీసీ మైస బిక్షపతి ఆస్పత్రికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి బాధితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని బిక్షపతి కోరారు.

# జీపీవోల మండల కమిటీ ఎన్నిక

**రాయపర్తి నవంబర్ 15 ప్రజాజ్యోతి**





వరంగల్ జిల్లా రాయపర్తి మండల పరిధిలోని గ్రామాల గ్రామ పాలన అధికారులు సంక్షేమం, పరస్పర సమన్వయం, మరియు పరిపాలన సౌలభ్యం కొరకు మండల స్థాయి సమాఖ్య కమిటీని ఏకగ్రీవంగా ఏర్పాటు చేసుకున్నాము అని జి పి ఓ పోగుల రమేష్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాఖ్య యొక్క అన్ని కార్యకలాపాలు దీనివల్ల పారదర్శకంగా కొనసాగించబడతాయి అన్నారు. కొత్తగా ఏర్పడిన మండల సమాఖ్య కమిటీ పదవులు

**మండల అధ్యక్షులు:** పోగుల రమేష్,ఉపాధ్యక్షులు గుడికందుల రామ్ ప్రసాద్
**ప్రధాన కార్యదర్శి** పబ్బ శంకర్
**కోశాధికారి:** కాయిత సంపత్
**కార్యవర్గ సభ్యులు:**
1. అబ్బరబోయిన రాధిక 2. రచ్చ రోజా 3. యాకర సంజీవ 4. ధార నరేష్ 5. నీరటి వీరేశ్ ఈ కమిటీ ఏర్పాటుకు సంబంధించిన వివరాలు సంబంధిత అధికారులకు తెలియజేయడం జరిగింది అని తెలిపారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రభుత్వం ధ్యేయం

## కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు

**ఏటూరు నాగారం నవంబర్ 15 ప్రజాజ్యోతి**



ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని ఏటూర్ నాగారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిటమట రఘు అన్నారు. శనివారం మండల పార్టీ ఆధ్వ ర్యంలో మండలంలోని షాపేల్లి గ్రామంలో నెలకొన్న మౌలిక సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఏమైనా సమస్యలు ఉంటే మంత్రి సీతక్క దృష్టికి తీసుకుని వెళ్లి వెంటనే పరిష్కారానికి కృషి చేస్తామని అన్నారు. గ్రామ ప్రజలకు నిత్యం ప్రజా సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని స్థానిక నాయకులు నిత్యం అందుబాటులో ఉండి సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి ఖలీల్ ఖాన్. జిల్లా అధికార ప్రతినిధి ముక్కెర లాలయ్య. బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి వావిలాల నరసింహారావు. మండల ఎస్టీ సెల్ అధ్యక్షుడు వినయ్ కుమార్. మండల నాయకులు కుక్కల రాములు.గంపల శివకుమార్. మదరీ రమేష్. తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబాలకు పరామర్శ



**రాయపర్తి నవంబర్ 15 ప్రజాజ్యోతి**
వరంగల్ జిల్లా రాయపర్తి మండల కేంద్రంలో పలు బాధిత కుటుంబాలను శనివారం పరామర్శించిన ఎస్ ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించే ఆర్థిక సహాయం అందించారు. చిన్నల ఉప్పలయ్య తల్లి, ఆకారపు కమలమ్మ మెండే వెంకన్న కుటుంబాలను పరామర్శించి మనం ధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు మండల పార్టీ నాయకులు లేతకుల రంగా రెడ్డి, రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య,గ్రామ పార్టీ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్,గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, ఫౌండేషన్ ప్రతినిధి ఎండీ యూసఫ్ మండల పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు సతీష్, ఎండీ అక్బర్, చిన్నల ఉప్పలయ్య, పోగులకొండ వేణు, చందు మల్లేష్, గుడ్డు గురునాథం, ఎనగందుల యాదగిరి, బల్లెం యాదగిరి, చందు లక్ష్మన్, కుంట రాంబాబు, నారగోని సామ్ ప్రసాద్, కాస్రబోయిన సంబరాజ్, భోజ్యా నాయక్, మైస వెంకటేశం,ఎండీ యకూబ్,గారే విష్ణు, పాల్గొన్నారు.

# ఘనంగా బిర్సాముండా జయంతి వేడుకలు

### గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహణ

**వెంకటాపురం,నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** ఆదివాసీ హక్కుల తొలి పోరాటయోధుడు బిర్సా ముండా 150వ జయంతి వేడుకలను శనివారం కమ్మరిగూడెం గ్రామంలో గొండ్వాన సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.గొండ్వాన సంక్షేమ పరిషత్ రాష్ట్ర కార్యదర్శి పూనెం సాయి, ములుగు జిల్లా అధ్యక్షుడు పూనెం ప్రతాప్ బిర్సాముండా చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు.అనంతరం నాయకులు పూనెంసాయి, పూనెం ప్రతాప్ మాట్లాడుతూ..నాడు బ్రిటిషర్లు అరాచకాలను ఎదిరించిన ఆదివాసీ యోధుడు బిర్సా ముండా అని,తన పోరాట పటిమతో ఆంగ్లేయులకు చెమటలు పట్టించిన బిర్సా ముండా చిన్నవయసులోనే కన్నుమూసిన పది కాలాల పాటు అందరూ గుర్తు పెట్టుకునేలా బ్రిటిష్ వాళ్ళతో పోరాటం సాగించాడని గుర్తు చేశారు.ఆనాటి బ్రిటిష్ దాష్టికాల్ని ఎండగట్టి ఆదివాసులను సమీకరించి,వారిని చైతన్యవంతులను చేశాడని అన్నారు.ఆదివాసీల సమూహాన్ని ఏర్పాటు చేసి,అడవి బిడ్డల ఆరాధ్య దైవంగా బిర్సా ముండా పేరొందాడని కొనియాడారు.ఆదివాసీ ప్రతిఘటన ప్రమాదాన్ని గుర్తించిన



బ్రిటీషు పాలకులు ఆయన్ను అరెస్టు చేసి విషప్రయోగం చేసి హతమార్చారని తెలిపారు.ఆయనను స్ఫూర్తిగా తీసుకొని నేటి తరం ఆదివాసీ హక్కుల కోసం కంకణం కట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో గొండ్వాన గ్రామ పెద్దలు పూనెం నాగేశ్వరావు,పర్శిక మోహనరావు,కార్యకర్తలు పర్శిక బాబురావు,వెంకటేష్,రాజేష్,పార్థు,జన్వంత్,నబక సమ్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

# సీనియర్ ఫోటోగ్రాఫర్ ఆకస్మిక మృతి

### సంతాపం తెలిపిన యూనియన్ సభ్యులు



**వెంకటాపురం,నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో స్పందన ఫోటో,వీడియో గ్రాఫర్స్ యూనియన్ ఆధ్వర్యంలో భద్రాచలం పట్టణానికి చెందిన ప్రముఖ సీనియర్ ఫోటోగ్రాఫర్ ఎస్.కె షరీఫ్ ఆకస్మిక మరణం పట్ల మండల కేంద్రానికి చెందిన ఫోటోగ్రాఫర్లు శనివారం సంతాపం తెలిపారు.ఆయన మరణం ఫోటోగ్రఫీ రంగానికి తీరని లోటని అన్నారు.స్థానిక ఫోటోగ్రఫీ వర్గాలు,కళా ప్రేమికులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన స్మృతికి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఫోటోగ్రాఫర్లు మాట్లాడుతూ..దశాబ్దాలపాటు ఫోటోగ్రఫీ ప్రపంచంలో అనేక కళాత్మక క్షణాలను సృష్టించిన ఆయనను అందరూ గౌరవంతో గుర్తుంచుకుంటారని అన్నారు.కేవలం కెమెరా నిపుణుడు మాత్రమే కాకుండా ఫోటోకు ప్రాణం పోసే కళాకారుడిగా,ప్రతి ఫ్రేమ్‌లో భావాన్ని సజీవం చేసే నైపుణ్యం ఆయన ప్రత్యేకతని, పెళ్లిళ్ల,శుభకార్యాలు,పండుగలు,సామాజిక కార్యక్రమాలు,ఏ సందర్భమైనా,షరీఫ్ క్లిక్‌లో పట్టబడిన ప్రతి ఫోటో ఒక కథ చెబుతుందని అభిమానులు పేర్కొంటారని తెలిపారు.కొత్తగా ఫోటోగ్రఫీ నేర్చుకునే యువతకు ఆయన గొప్ప గురువుగా నిలిచారని,కెమెరా టెక్నిక్స్ గానీ,ఫ్రేమ్ సెట్టింగ్స్ గానీ,తన అనుభవాన్ని ఎవరితోనైనా సందేహం లేకుండా పంచుకునే ఓ మహానుభావుడని గుర్తు చేసుకున్నారు.పేద కుటుంబాలకు ఉచితంగా సేవలందించడం,అవసరమైన వారికి కెమెరాలు ఇవ్వడం,ప్రోత్సాహక మాటలతో వారిని నిలబెట్టడం ఆయన మానవత్వానికి నిదర్శనమని తెలిపారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు శ్రీరాముల సధశివరావు,రాగం సాంబ,చెన్నం రాజు, వంకాయల రాము,వేల్పుల కిశోర్,చిట్యాల రవీందర్,బంధ రవి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రెండవ రోజు ప్రతిష్టాపన వేడుకలు

**వేదపండితుల వేదఘోషలతో ఘనమైన హెూమాలు**

**ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రతిష్టాపనోత్సవం ఆలయ ప్రాంగణం విద్యుత్ దీపాలతో కనువిందు**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15** గణపురం మండల కేంద్రంలోని శ్రీ పట్టాభి సీతారామచంద్ర స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న గణపతి, శివలింగ, నవగ్రహ, అష్టబలిపీఠ ప్రతిష్టాపనతో పాటు కుంభాభిషేక మహెూత్సవాలు రెండవ రోజు శనివారం ఘనంగా కొనసాగాయి. ఆలయ ప్రాంగణం శివనామస్మరణలతో, హరినామ గోషలతో మారుమ్రోగింది. శనివారం తెల్లవారుజా మునే వేదపండితులు మంగళవాద్య నాదాలతో నిత్య హెూమాదులను ప్రారంభించి పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం దేవతామూర్తులకు అష్టోత్తర శతకలశ కుంభాభిషేకం నిర్వహించగా, విగ్రహమూర్తులకు దాన్యసేనాది వాసం వేడుక ఎంతో వైభవంగా జరిగింది. సహస్రలింగార్చన ప్రత్యేక పూజా కార్యక్రమాలు వేద మంత్రోచ్ఛారణల మధ్య అత్యంత ఆధ్యాత్మిక వాతావరణంలో కొనసాగాయి. పూజా కార్యక్రమంలో పాల్గొన్న భక్తులందరికీ



ఆత్మీయ అనుభూతి కలిగింది. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ మహెూత్సవాలు ఆధ్యాత్మికతకు వేదికగా మారాయి. ఆదివారం ఉదయం 6 గంటలకు గణపతి, నవగ్రహ, శివలింగ, అష్టబలిపీఠ ప్రతిష్టాపన మహెూత్సవాన్ని అత్యంత వైభవంగా నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ తాళ్లపల్లి గోవర్ధన్ గౌడ్ తెలిపారు. మహెూత్సవ సందర్భంగా ఆడపడుచులందరూ తమ ఇళ్ల వద్ద నుండి మంగళహారతులతో నడకబాటలోని దేవాలయానికి విచ్చేసి స్వామి దరహాసనానికి హారతులు అందించాలని కోరారు. ఆలయ ప్రాంగణంలో పూజా కార్యక్రమాల అనంతరం అన్నప్రసాద కార్యక్రమం ఏర్పాటు చేస్తున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. భక్తుల రాకపోకలకు, సకల ఏర్పాట్లకు వాలంటీర్లు కృషి చేస్తున్నారు. ఆలయం చుట్టుపక్కల విద్యుత్ దీపాల అలంకరణతో కనువిందు చేస్తున్నాయి.

## నూతన వధూవరులను ఆశీర్వాదించిన టీపీసీసీ ఝాన్సీ రాజేందర్ రెడ్డి

**పాలకుర్తి నవంబరు 15 ప్రజాజ్యోతి**



మండల కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ముత్తారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకుల భాస్కర్ చెల్లె వివాహ మహెూత్సవంలో టిపిసిసి ఉపాధ్యక్షులు ఝాన్సీ రాజేందర్ రెడ్డి శనివారం పాల్గొని నూతన వధవరులు చల్లగా నూరేళ్ల జీవించి పిల్లాపాపలతో సుఖ సంతోషాలతో ఉండాలని ఆశీర్వదించినారు. వారితో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రాపాక సత్యనారాయణ, మండల పార్టీ అధ్యక్షులు గిరగాని కుమారస్వామి, మాజీ సర్పంచ్ వీరమనేని యా కాంతారావు, చిలువేరు కృష్ణమూర్తి, నల్లమాస రమేష్, పన్నీరు వెంకన్న, గాదెపాక భాస్కర్, కారపో తుల శ్రీనివాస్, గోనె అశోక్ రెడ్డి, మహేందర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## దప్పుల వేలంపాట దక్కించుకున్న తిక్క సంపత్

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**



గణపురం మండల కేంద్రంలో మాదిగలు కులస్తుల సమావేశం నిర్వహించి కుల పెద్ద మనుషుల సమక్షంలో కుల పెద్దలు దప్పు కళాకారుల కోసం దప్పుల వేలంపాట నిర్వహించడం జరిగింది ఈ వేలం పాటను తిక్క సంపత్ పెద్ద మొత్తంలో వేలం పాట పాడి దప్పుల టెండర్ ను సొంతం చేసుకోవడం జరిగింది గణపురం గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు నిత్య జీవితంలో దప్పులతో ఉండే అవసరాల కోసం తిక్క సంపత్ 9177711491 సంప్రదించగలరు

## పూర్తయిన తొలి ఇందిరమ్మ ఇళ్లు నిర్మాణం..!

**గృహ నిర్మాణ ఏఈ నవీన్ తో కలిసి పరిశీలించిన ఎంపీడీఓ**

**చివరి విడత ఆర్థిక సహాయం అందజేత**

**ఖానాపూర్/నవంబర్ 15(ప్రజా జ్యోతి)**



ఖానాపూర్ మండలం రాగం పేటలో ఇందిరమ్మ ఇళ్ల పథకంలో మంజూరైన ఇంటి నిర్మాణం పూర్తి చేసిన లబ్ధిదారు కుందనపెల్లి మాధవి, సంపత్ దంపతుల గృహాన్ని ఎంపీడీవో వనపర్తి అద్వైత శనివారం పరిశీలించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మాణానికి అందించవలసిన చివరి విడత రూ. లక్ష ఆర్థిక సహాయం హౌసింగ్ ఏఈ నవీన్ తో కలిసి లబ్ధిదారు ఖాతాలోకి బదిలీ చేయించారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా మండలంలో తొలి ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారు దంపతులను ఎంపీడీఓ అభినందించారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి మాలతి తదితరులున్నారు.

## నూతన గృహ ప్రవేశంలో పాల్గొన్న సోద



**పరకాల, నవంబర్ 16, (ప్రజా జ్యోతి):** పరకాల మున్సిపల్ పరిధిలోని 20 వార్డుకు చెందిన మాజీ వార్డు మెంబర్ బొచ్చు శ్రీనివాస్-కళావతి(డీలర్) నూతన గృహప్రవేశ మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ సమన్వయ కమిటీ సభ్యులు, మున్సిపల్ మాజీ చైర్మన్ సోదా రామకృష్ణ.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ 20వ వార్డు అధ్యక్షులు బొచ్చు సాల్మన్, నాయకులు మునిగంటి విష్ణువర్ధన్, ఏకు బొబ్బిలి తదితరులు పాల్గొన్నారు.

# భగవాన్ బీర్స ముండా 150వ జయంతి

## - ఘనంగా నిర్వహించిన బర్లగూడెం గ్రామపంచాయతీ కార్యదర్శి



**వెంకటాపురం,నవంబర్ 15 (ప్రజాజ్యోతి):** కేంద్ర ప్రభుత్వ ఆదేశానుసారంగా బర్లగూడెం గ్రామపంచాయతీలో పంచాయతీ కార్యదర్శి తాటి మౌనిక అధ్యక్షతన భగవాన్ బీర్స ముండా 150వ జయంతి వేడుకను శనివారం ఘనంగా నిర్వహించారు.ముందుగా బీర్స ముండా చిత్ర పటానికి సిద్దబోయిన సర్వేష్,కొర్స నర్సింహా మూర్తి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం ఆదివాసీ నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షులు కొర్స నర్సింహా మూర్తి,న్యాయవాది చింత సమ్మయ్య,తుడుందెబ్బ జిల్లా నాయకులు సిద్దబోయిన సర్వేష్,కుచ్చింటి చిరంజీవి మాట్లాడుతూ..తెల్ల దొరల నిరంకుశ పాలనకు వ్యతిరేఖంగా పోరాటం చేసిన స్వతంత్ర సమర యోధుడు బీర్స ముండా అని కొనియాడారు.జార?ండ్ రాష్ట్రంలోని రాంచి సమీపంలోని ఉలి హాట్ గ్రామంలో 1875 నవంబర్ 15 న జన్మించారని తెలిపారు.19 వ శాతబ్ద పు చివరి రోజుల్లో మధ్యప్రదేశ్,జార?ండ్,బీహార్,చతీష్గడ్ బ్రిటిష్ వారికీ వ్యతిరేఖంగా జరిగిన మిలినేరియన్ ఉద్యమానికి బీర్స ముండా నాయకత్వం వహించడని అన్నారు.సామ్రాజ్య వాద వలస పాలకుల నిరంకుశంత్వానికి వ్యతిరేఖంగా పోరాటం చేసి భగవాన్ బీర్స గా పేరుగాంచినట్టు వివరించారు.ప్రజల నుండి అధిక పన్నులు వసూలు చేస్తూ,ప్రజలను చిత్రహింసలు గురి చేస్తున్న బ్రిటిష్ వారికీ వ్యతిరేకం గా ఎన్నో పోరాటాలు చేసారు.రవి హస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యన్ని గడగడలాడించిన మన్యం వీరుడు బీర్స అని కొనియాడారు.1857 సిపాయిల తిరుగుబాటు కంటే ముందే ఆదివాసీలు తెల్ల దొరలపై తిరుబాటు చేసారని అన్నారు.ఆదివాసీ యోధుల చరిత్రని ప్రజలకు అందుబాటులోకి తేవాల్సిన బాధ్యత పాలకుల పైన ఉందని గుర్తు చేసారు.ఎంతోమందికి స్పూర్తిని ఇచ్చిన బీర్స ముండా స్వతంత్ర పోరాటమే నేడు సెంట్రల్ పార్లమెంట్ లో ఆయన విగ్రహం పెట్టడానికి కారణం అయిందన్నారు.బీర్స ముండా చరిత్రని పాఠ్యంశాల్లో పొందు పర్చాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరినారు.మొట్టమొదటిసారిగా బర్లగూడెం గ్రామ పంచాయతీ లో బీర్స ముండా 150 జయంతిని నిర్వహించిన కార్యదర్శి తాటి మౌనికకు పంచాయతీ ప్రజలు ధన్యవాదములు తెలిపారు. పంచాయతీ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ విజయలక్ష్మి,ఫీల్డ్ అసిస్టెంట్ పాయం రాంబాబు,పుష్ప,గోపి నాద్,పోతు రాజు,కుచ్చింటి చందర్ రావు,తాటి చందర్ రావు,పాయం రాంబాబు,శ్రీరామలు,రాజు తదితరులు ఈ కార్యక్రమం లో పాల్గొన్నారు.

# ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో ప్రత్యేక లోక్ అదాలత్

**ములుగు జిల్లా స్టాఫ్ రిపోర్టర్ (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా కోర్టు ప్రాంగణంలో జాతీయ,రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థల ఆదేశాల అనుసారం శనివారం జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి టి. కన్నయ్య లాల్ ప్రత్యేక లోక్ అదాలత్ ను ప్రారంభించి మాట్లాడుతూ..రాజీ మార్గమే రాజా మార్గం అని,ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో కక్షిదారులు తమ కేసులను రాజీకుదుర్చు కొని ప్రశాంతమైన జీవనాన్ని గడపాలని తెలిపారు.అలాగే ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో తమకేసులను రాజీ చేసు కుంటే అప్పీల్ ఉండదని ఇదే అంతిమతీర్పు అని అన్నారు. అలాగే ఐదు నెలల క్రితం కోర్టు లో విడాకుల కోసం దరఖాస్తు చేసుకున్న దంపతులకు న్యాయవాది రంగోజు బిక్షపతి మధ్యవర్తిత్యం వహించి వారి ఇద్దరికీ రాజీ కుదుర్చి ఇరు దంపతులు జడ్జి ముందు దండలు మార్చుకోవడం జరిగింది.ఈ ప్రత్యేక లోక్ అదాలత్ లో మూడుబెంచీలు ఏర్పాటు చేసి మొత్తం 151 పెండింగ్ కేసులు పరిష్కరించడం జరిగిందని తెలిపారుఈ కార్యక్రమంలో ఇంచార్జి జూనియర్ సివిల్ జడ్జి ఎన్.శాంతి




సోనీ,అర్డీఓ వెంకటేష్,బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సిహెచ్.వేణు గోపాలచారి,జనరల్ సెక్రటరీ రంగోజు బిక్షపతి, న్యాయ వాదులు వై.నర్సిరెడ్డి,వినయ్ కుమార్,కొండి రవీందర్,కె. సునీల్ కుమార్,డి.సుధాకర్ , ఎస్.చిరంజీవి, ఓ.రాజేందర్, ఆర్.రాజ్ కుమార్,సిహెచ్. కావ్య,డిఫెన్స్ కౌన్సిల్ సభ్యులు మేకల మహేందర్, బానోత్ స్వామిదాస్,ఎస్సై సిహెచ్ వెంకటేశ్వరరావు, కోర్ట్ లైజనింగ్ ఆఫీసర్ ఎన్.లక్ష్మణ్ పోలీస్ అధికారులు, కోర్టు కానిస్టేబుల్స్,కోర్ట్ సిబ్బంది వివిధ బ్యాంకు మేనేజర్లు, కక్షిదారులు తదితరులు పాల్గొన్నారు.

# 24 గంటల వైద్యం అందించేలా చూడాలని గ్రామస్తుల వినతిపత్రం




**కొడకండ్ల నవంబర్ 15 (ప్రజాజ్యోతి) :** కొడకండ్ల మండల కేంద్రంలోని పీహెచ్సీలో సిబ్బంది కొరత వలన ప్రజలకు వైద్య సేవలు సరిగా అందటం లేదని, అత్యవసర సమయాలలో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పీహెచ్సీలో సిబ్బంది కొరత లేకుండా చూడాలని 24 గంటలు డాక్టర్ అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని డీఎం అండ్ హెచ్ఓను కోరుతూ రాసిన వినతి పత్రాన్ని శనివారం కొడకండ్ల గ్రామస్తులు మండల వైద్యాధికారికి అందజేశారు. మండల కేంద్రంతోపాటు చుట్టుపక్కల ఉన్న గ్రామాల ప్రజలు వైద్య సదుపాయాలు అందక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. శుక్రవారం డిఎంహెచ్వో మల్లికార్జునరావు మాతృశ్రీ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సీజ్ చేయగా గ్రామస్తులు శనివారం ఉదయం గ్రామపంచాయతీ వద్దకు చేరి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందిస్తున్న నరసింహా రాజుకు చెందిన మాతృశ్రీ క్లినిక్ ను సీజ్ చేయటం పట్ల ఆందోళన తెలిపారు. నిత్యం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటున్న గ్రామీణ వైద్యునికి చెందిన క్లినిక్ సీజ్ చేయటం పట్ల, అలాగే 24 గంటలు వైద్య సేవలు అదెలా చర్యలు తీసుకోవాలని కోరుతూ గ్రామస్తులు గ్రామంలో శాంతి యుత ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు స్వచ్ఛందంగా పాల్గొన్నారు.

## కామారెడ్డి బీసీ రిజర్వేషన్ ఆక్రోష్ సభకు బయలుదేరిన గణపురం మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**



కామారెడ్డిలో జరిగే బీసీ రిజర్వేషన్ ఆక్రోష సభకు బయలుదేరిన గణపురం మండల బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ నాయకులు బీసీలకు 42% రిజర్వేషన్ ని తొమ్మిదవ షెడ్యూల్లో చేర్చితేనె బీసీలకు శాశ్వత విముక్తి కలుగుతుందని బిసి 42% రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో జరిగే ఈసీ ఆక్రోష సభకు బీసీ జేఏసీ నాయకులు వల్లాజీ రఘుపతి, బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ జిల్లా నాయకులు కండే రవి , కోగిల జితేందర్ ,కుర్రి స్వామినాదన్ ,కండే సదయ్య తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

### - ఉద్యమకారుల ఫోరం మండల ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవలిరావు

**మహాముత్తారం నవంబర్ 15, ప్రజాజ్యోతి**



తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మహాముత్తారం మండల ఉద్యమకారుల ఫోరం ప్రధాన కార్యదర్శి లింగమల్ల సడవలి రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు నేటి వరకు ప్రారంభం కాలేదని విమర్శించారు.తెలంగాణ ఉద్యమకారుల సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఉద్యమకారులను గుర్తించి గుర్తింపు కార్డులు జారీ చేయాలన్నారు.ప్రతి ఉద్యమకారునికి 250 గజాల ఇంటి స్థలం మంజూరు చేయాలని, పెన్షన్లు ఇవ్వాలని, తెలంగాణ ఉద్యమకారుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.అలాగే తెలంగాణ ఉద్యమకారులందరూ జిల్లాలోని ప్రతి మండలంలో మీమీ ప్రజా ప్రతినిధులకు ఉద్యమకారుల సమస్యల పరిష్కారం కొరకు వినతి పత్రాలు అందజేయాలని పిలుపునిచ్చారు.


# పో(స్ట్) ర్జరీ మాస్టర్..

### - రిజిస్టర్ పోస్టులో వచ్చిన ఎల్ఐసి బాండ్ పేపర్

### - తనకు ఇవ్వకుండానే ఇచ్చినట్టుగా ఆఫీసులో సబ్మిట్ చేసిన వైనం

**పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**






వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం అన్నారంలో షేక్ ఇమ్రాన్ అనే వ్యక్తికి గత నెలలో రిజిస్టర్ పోస్టులో ఎల్ఐసి బాండ్ రాగా అట్టి బాండు తనకు ఇవ్వకుండానే ఇచ్చినట్టుగా స్థానిక పోస్టుమాస్టర్ సారంగపాణి ఆఫీసులో సబ్మిట్ చేశాడని.. తను ఎల్ఐసి ఆఫీస్, వరంగల్ పోస్టల్ ఆఫీస్ వెళ్లి అడగగా మీకు బాండ్ పంపించాము.నీకు ముట్టినట్టు మా వద్ద రిసీవ్డ్ ఉంది... అని చెప్పడంతో ఆశ్చర్యపోయినట్లు... తనకు పోస్టుమాస్టర్ సారంగపాణి ఎల్ఐసి బాండ్ ఇవ్వకుండానే ఇచ్చినట్లు ఫోర్జరీ చేయడంపై వరంగల్ పోస్టల్ సూపెండెంట్, జిల్లా కలెక్టర్కు ఫిర్యాదు చేసినట్లు ఇమ్రాన్ తండ్రి మైబిల్లి ఆరోపించారు. అంతేకాకుండా గ్రామంలో పింఛన్దారుల వద్ద ప్రతినెల ఆర్డి పేరుమీద ఒక్కొక్కరి వద్ద 500, వెయ్యి రూపాయలు తీసుకొని పాసుబుక్కులో రాయకుండా, వారికి డబ్బులు ఇవ్వడం లేదని, పింఛన్ ఇచ్చే క్రమంలో ప్రతి ఒక్కరికి 16 రూపాయలు చిల్లర ఇవ్వకుండా వారిని ఇబ్బందులకు గురిచేస్తున్నాడని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఈ విషయమై పోస్టల్ డిపార్ట్మెంట్కు ఫిర్యాదు చేసినప్పటికీ... ఇంతవరకి అతనిపై ఎంక్వయిరీ చేయడం లేదని తనకు బాండు సైతం ఇప్పటివరకు ఇవ్వలేదని... ఈ విషయమై హైదరాబాద్ డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోస్టల్ డిపార్ట్మెంట్ ని సంప్రదించనున్నట్లు ఆయన తెలిపారు.

# మండలంలో మొదటి ఇందిరమ్మ ఇల్లు గృహప్రవేశం

**- పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ**

**- మా కల నెరవేరింది ఇందిరమ్మ ఇళ్లు లబ్ధిదారు ఎర్రమనేని శ్రీదేవి రవీందర్**

**పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం శ్రీనగర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు నూతన గృహ ప్రవేశ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ పాల్గొన్నారు. ఈ సందర్భం వారు మాట్లాడుతూ మండలంలోనే అందరికంటే ముందు ఇందిరమ్మ ఇల్లు నిర్మాణం పూర్తి చేసుకొని నూతన గృహప్రవేశ కార్యక్రమం నిర్వహించచినందున అభినందనలు తెలిపి సన్మానించారు. జిల్లాలో ఇందిరమ్మ ఇళ్లు వేగవంతంగా నిర్మాణాలు జరుగుతున్నాయని అలాగే లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు పారదర్శకంగా పడుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ సీనియర్ మహిళా నాయకురాలు తొర్రి పద్మ కుమార్ లబ్ధిదారులను నూతన వస్త్రాలతో సత్కరించారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు యర్రమనేని రవీందర్ శ్రీదేవి మాట్లాడుతూ.. మొత్తంగా ఇప్పటి వరకు రూ.4 లక్షలు బ్యాంకు అకౌంట్లో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం జమ చేయడం జరిగింది, ఎమ్మెల్యే కెఆర్ నాగరాజు, జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు పిన్నింటి అనిల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు జాటోత్ శ్రీనివాస్ నాయక్, అధికారులు, ఎంపిడిఓ శంకర్ నాయక్ ల సహకారంతో



నిరుపేద కుటుంబానికి చెందిన మాకు సొంత ఇంటి కల సకారం అయిందని లబ్ధిదారులు ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు గరికపాటి రామారావు, శ్రీనగర్ గ్రామ ఇందిరమ్మ కమిటీ సభ్యులు రాంబాబు, వెంకటేశ్వర్లు, శ్రీధర్, ఎండి రేష్మ, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకురాలు తొర్రి పద్మ కుమార్ యాదవ్, ఏనుగల్ గ్రామపార్టీ అధ్యక్షులు కుమార్, మల్లె తండా గ్రామ పార్టీ అధ్యక్షులు భూక్య శ్రీను, మాజీ సర్పంచ్ హైమవతి ప్రసాద్, శ్రీనగర్ గ్రామపంచాయతీ కార్యదర్శి విజయ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితి..

**- ఆర్టీసీ డ్రైవర్ నిర్లక్ష్యంతో కాలు విరిగిన ఒక నిరుపేద యువకుడు**

**- ఇంతవరకు కనికరం లేని ఆర్టీసీ..**

**పర్వతగిరి, నవంబర్ 15 (ప్రజాజ్యోతి)**
వరంగల్ జిల్లా పర్వతగిరి మండలం కల్లెడ గ్రామానికి చెందిన దాసరి రవి వరంగల్ నుండి కల్లెడకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుండగా మార్గ మధ్యలో అకస్మాత్తుగా పలిగిన టైరు పైన ఉన్న సిటులో కుర్చోని ప్రయాణిస్తున్న రవికి బలంగా తగిలి కూడి కాలు విరిగి మూడు చోట్ల సర్జరీ చేశారని బాధితుడు తెలిపారు. గత నెల ఆరవ తేదిన ఈ సంఘటన జరిగిందని సంబంధిత ఆర్టిసి అధికారులు, బస్సు యజమాని డ్రైవర్ జరిగిన తప్పిదానికి నష్టపరిహారం చెల్లిస్తామని కుటుంబ సభ్యులకు తెలిపి ఎలాంటి కేసు నమోదు చేయొద్దని వేడుకోని ఇప్పటి వరకు పట్టించుకున్న నాథుడే లేదని వాపోతున్నారు. బాధితుడికి భార్య సంధ్య ఇద్దరు అమ్మాయిలు,ఓ బాబు వృద్యాప్యంలో ఉన్న తండ్రి ఉన్నారు. దినసరి కూలీ వ్యవసాయ పనుల ట్రాక్టర్ డ్రైవర్ గా పని చేస్తున్న రవి రెక్కాడితే కానీ డొక్కాడని పరిస్థితని స్థానికులు అంటున్నారు. గత నెల పదిరోజులుగా హాస్పిటల్ లోనే వైద్యం చేయించుకున్న





రవి ఇంకా ఆరు నెలలు మంచం లోనే ఉండి వైద్యం చేయించుకోవాలని ఇప్పటికైనా సంబంధిత అధికారులు... బస్సు యజమాని డ్రైవర్ వెంటనే స్పందించి రవిని ఆర్థికంగా ఆదుకోవాలని వారి కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

# వరి కోతల సమయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలి


**- యంత్రాల యజమానులు జాగ్రత్తలు తీసుకోవాలి - కొనుగోలు కేంద్రాల్లో అన్ని ఏర్పాట్లు చేయాలి**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**
వరి కోత ల సమయంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని యంత్రాల యజమానులు నిబంధనల ప్రకారం వరికోతలు ప్రారంభించాలని గణపురం తహసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి అన్నారు. శనివారం మండల కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వరి కోత యజమానులకు ధాన్యం కోత, కొనుగోలు లో



తీసుకోవాల్సిన జాగ్రత్తల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో తహసీల్దార్ సత్యనారాయణ స్వామి మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాల్లో మౌళిక సదుపాయాలైన నీడ సౌకర్యం, ఎలక్ట్రానిక్ తూకం మెషిన్, తాగు నీరు, టార్పాలిన్ లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. మండల వ్యవసాయ శాఖ అధికారి ఐలయ్య మాట్లాడుతూ వరి కోత సమయంలో బ్లోయర్ ఆన్ లో ఉండాలని, మెషిన్ ఆర్ పి ఎం- 18 - 20 ఉండాలని. 3.గేర్ పొసిషన్ ఏ మోడ్ నుండి బి1 కు ఉండే విధంగా వరి కోతలు కోయాలని, తద్వారా తాలు లేకుండా నాణ్యమైన ధాన్యం వస్తుందని, వరి కోత యంత్రాల యజమానులు, రైతు సోదరులు ఈ జాగ్రత్తలు పాటించాలని సూచించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో ఏ గ్రేడ్ వరి క్వింటాల్ కు 2389 లు, కామన్ రకం 2369 లు సన్న ధాన్యం కు క్వింటాల్ కు 500 ల బోనస్ అందించడం జరుగుతుందని రైతులకు వివరించారు. నాణ్యమైన ధాన్యం తేమ శాతం 17 లోపు ఉన్నవి కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో గణపురం పిఎసిఎస్ చైర్మన్ కన్నెబోయిన కుమార్ యాదవ్ గణపురం ఎస్ఐ రేఖ అశోక్, వ్యవసాయ విస్తరణ అధికారులు పవన్ కళ్యాణ్, కళ్యాణ్, అమూల్య, పిఎసిఎస్ సీఈవో సురేష్,రవీందర్ , సొసైటీ సిబ్బంది పాల్గొన్నారు.

## చింటూ గౌడ్ నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు



**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**
గణపురం మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ యూత్ నాయకుడు గాజర్ల చింటూ గౌడ్, ప్రసన్నల నిశ్చితార్థ వేడుక శనివారం నర్సంపేట నియోజకవర్గం ముత్తోజిపేటలో జరగగా బి ఆర్ ఎస్ నాయకులు వారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు గణపురం టౌన్ అధ్యక్షుడు హఫీజ్, యూత్ నాయకులు ఇమ్రాన్,నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా శివ శంకర్ గౌడ్

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**



జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గా గణపురం మండల కేంద్రానికి చెందిన బత్తిని శివ శంకర్ గౌడ్ ఆర్ కృష్ణయ్య ఆదేశాలతో శనివారం నియామకమయ్యా రు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పులి శ్రీనివాస్ గౌడ్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు బుట్టి శ్యామ్ యాదవ్ ఆధ్వర్యంలో శివశంకర్ గౌడ్ ను ఎంపిక చేశారు. గతంలో వివిధ సంఘాల్లో అంకితభవంతో పనిచేసిన బత్తిని శివ శంకర్ గౌడ్ కు ఈ అవకాశం దక్కింది. తనపై నమ్మకంతో అవకాశం కల్పించిన రాష్ట్ర జిల్లా కమిటీలకు శివశంకర్ గౌడ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## గ్రామీణ ప్రాంత క్రీడలను కాపాడుకోవాలి

**బిజెపి జిల్లా కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య**

**బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు క్రీడా సామాగ్రి వితరణ**

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**



గ్రామీణ ప్రాంత క్రీడలను కాపాడుకోవాలని భూపాలపల్లి జిల్లా బిజెపి కార్యదర్శి జిట్టబోయిన సాంబయ్య అన్నారు. గణపురం మండల కేంద్రానికి చెందిన బాల్ బ్యాడ్మింటన్ క్రీడాకారులకు బిజెపి జిల్లా కార్య దర్శి జిట్టబోయిన సాంబయ్యలిక్రీడ సామాగ్రితో పాటు కోర్టుకు సంబం ధించిన నెట్టును శనివారం అందజేశారు. ఈ కార్యక్రమంలోరాష్ట్ర నాయ కులు దుప్పటి భద్రయ్య, మహేష్ మండల నాయకులు మిట్ట కుమారస్వామి, ఐయిత నరేష్,కుక్కముడి రమేష్, మాదాసుమొగిలి, భూక్యహరిలాల్ క్రీడాకారులు రవీందర్, సతీష్, అంజద్ సదయ్య,చందర్ గౌడ్,సాగర్,తిరుపతి,మల్లేష్ యాదవ్, దుర్గయ్య, రాజ్ కుమార్, శివ, బటికె స్వామి, నామల కుమార్,ఆర్కే వెన్నెల శంకర్, బి రవి,నరసయ్య దుబ్యాల తిరుపతి, ప్రభాకర్ కోచ్, పాల్గొన్నారు.

## ప్రథమవర్ధంతిలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు

**గణపురం ప్రజాజ్యోతి నవంబర్15**



గణపురం మండల కేంద్రంలో కాంగ్రెస్ సీనియర్ నాయకుడు చిట్యాల కుమారస్వామి గారి ప్రథమ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొని వారి ఫోటోకు పూలమాల వేసి నివాళులు అర్పించిన గణపురం మండల మాజీ ఎంపీపీ వడ్లకొండ నారాయణ గౌడ్ పోశాల మహేష్ కుమార్ యుగంధర్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# చెరువుల ప్రాముఖ్యతను గుర్తించండి

**చెరువులు, కుంటల గుర్తింపుపై అధికారులతో సమావేశం**

**హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్**



**హనుమకొండ 15 నవంబర్ (ప్రజాజ్యోతి)**
హనుమకొండ జిల్లాలోని చెరువులు, కుంటల ప్రాముఖ్యతను గుర్తించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ సాగు నీటిపారుదల శాఖ అధికారులను ఆదేశించారు. శనివారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా ఫారెస్ట్ అధికారి లావణ్య, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ చాహత్ బాజ్ పాయ్, జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ జిల్లాలో తడి నేలలు (వెట్ ల్యాండ్స్ )ను గుర్తించి వాటి పరిరక్షణకు త్వరగా సమగ్ర కార్యాచరణ ప్రణాళిక రూపొందించడం కోసం బుధవారం నాటికి నివేదికను సాగునీటిపారుదల అధికారులు అంద జేయాలన్నారు. జియో శాటిలైట్ ఇమేజెస్ ద్వారా జిల్లాలో 267 చెరువులు, కుంటలు గుర్తించబడ్డాయని అన్నారు. జాబితాలో ఉన్న మేరకు 267 చెరువులు, కుంటలను స్థానిక పంచాయతీ కార్యదర్శితో పాటు సాగునీటిపారుదల శాఖ అధికారులు సందర్శించి వివరాల నివేదికను సమర్పించాలన్నారు. ప్రాధాన్యత క్రమంలో వంద ఎకరాల విస్తీర్ణం కలిగిన జిల్లాలోని 11 చెరువులను సాగునీటి పారుదల శాఖ డీఈ లు క్షేత్రస్థాయికి వెళ్లి పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మార్గదర్శకాల ప్రకారం నిర్ణీత ఫార్మట్ లో సమగ్ర వివరాలను అందజేయాలన్నారు. చెరువులు, కుంటలు ఉన్న భూములు ఎలాంటివి, నీటి సామర్థ్యం ఎంత, అక్కడి ప్రత్యేకతలు, తదితర అంశాలను తెలియజేస్తూ నివేదికను అందించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా అటవీ శాఖ అధికారి లావణ్య సర్వే కు సంబంధించిన అంశాల గురించి అధికారులకు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి రవీందర్ సింగ్, జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీ రమాకాంత్, సాగునీటిపారుదల డిఈ రామ్మోహన్, కాలుష్య నియంత్రణ మండలి ఈఈ సునీత, మత్స్యశాఖ అధికారి శ్రీపతి, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వేయిస్తంభాల రుద్రేశ్వర దేవాలయంలో
# సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు





**హనుమకొండ 15 నవంబర్ (ప్రజాజ్యోతి)**
చారిత్రక, శిల్ప వైభవంతో నిలిచిన వేయిస్తంభాల రుద్రేశ్వర స్వామి దేవాలయంలో కార్తీకమాసం ముందస్తు ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. కార్తీకమాసాన్ని పురస్కరించుకొని ఆలయ అర్చకులు గంగు ఉపేంద్ర శర్మ, పర్యవేక్షణలో సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతాలు భక్తిశ్రద్ధల నడుమ ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు కుటుంబ సమేతంగా హాజరై వ్రతాల్లో పాల్గొని స్వామివారి అనుగ్రహాన్ని అందుకున్నారు. ఈ వేడుకల సందర్భంగా తెలంగాణ రాష్ట్ర పొట్టి శ్రీరాములు తెలుగు విశ్వవిద్యాలయం వైస్‌ఛాన్సలర్ వెల్దండి నిత్యానందరావు సోమవారం సాయంకాలం రుద్రేశ్వరాలయాన్ని సందర్శించారు. కార్తీక మాసం బహుళ ఏకాదశి పుణ్యకాలంలో దేవాలయ దర్శనం ఎంతో విశిష్టమని భావిస్తూ, ఆయన ఆలయానికి చేరుకున్న వెంటనే ఆలయ పురోహితులు వేద మంత్రోచ్చారణలతో స్వాగతం పలికారు. వీసీ నిత్యానందరావు ముందుగా ఉత్తిష్ట గణపతికి ప్రత్యేక పూజలు నిర్వహించగా, అనంతరం రుద్రేశ్వర స్వామివారి సన్నిధానంలో రుద్రాభిషేకం, అర్చన కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ అధికారులు వీసీకి సంప్రదాయ మర్యాదలతో ఘన స్వాగతం పలికి, పూజల అనంతరం తీర్థప్రసాదాలు, శేష వస్త్రాలు అందజేశారు. తదుపరి ఆలయ ప్రాంగణంలో గల ఆంజనేయ స్వామి సన్నిధిని సందర్శించిన వీసీ, దేవాలయ ప్రత్యేకతగా చెప్పబడే రావి%-%వేప చెట్లు కలిసిన పవిత్ర స్థలంలో దీపాలు వెలిగించడం ద్వారా కార్తీక దీపారాధనలో పాల్గొన్నారు. దీపాల కాంతులతో దేవాలయ ప్రాంగణం మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని సంతరించుకుంది. ఈ సందర్శన సందర్భంగా గిరిజన విజ్ఞాన పీఠాధిపతి గడ్డం వెంకన్న వీసీ వెంట ఉండి, ఆలయ కార్య కలాపాలు, కార్తీకమాస పూజా పద్ధతులు, దేవాలయ చారిత్రక ప్రాశస్త్యం గురించి వివరించారు. భక్తులతో కలిసి ఆలయ ప్రాంగణంలో దీపాలు వెలిగించిన గడ్డం వెంకన్న, కార్తీకమాసం ఆధ్యాత్మికతను ప్రజలందరూ అనుసరించాలని పిలుపునిచ్చారు. భక్తుల రద్దీతో దేవాలయం సందడిగా మారగా, అర్చకులు భక్తులకు తీర్థప్రసాదాల పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు వీసీతో కలిసి ఫోటోలు దిగుతూ దేవాలయ అభివృద్ధి పై అభిప్రాయాలు పంచు కున్నారు. రుద్రేశ్వరాలయం ఆధ్యాత్మిక కార్యక్రమాలతో కళకళలాడిన ఈ సాయంత్ర వేళ భక్తులకు చిరస్మరణీయంగా నిలిచింది.



# పత్తి పంట.. సీసీఐ తంటా



**కరీంనగర్,నవంబర్ 15 :**
మార్కెట్‌లో పత్తి కొనుగోళ్లు చేపట్టి రైతులకు మద్దతు ధర లభించేలా చూడాల్సిన సీసీఐ (కాటన కార్పొరేషన ఆఫ్ ఇండియా) ఆ కొనుగోళ్ల విషయంలో తిరకాసుపెడుతున్నది. ఎకరాకు ఎంత దిగుబడి వచ్చినా 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేస్తుండడంతో రైతులు మిగతా దిగబడిని ప్రైవేట్ వ్యాపారులకు మద్దతు ధర రాకున్నా అమ్ముకోవలసిన దుస్థితిని కలిగిస్తున్నది. మద్దతుధర పెద్దగా లాభసాటిగా లేకున్నా కనీస తోడ్పాటుగానైనా ఉంటుందని, సీసీఐ కొనుగోలు చేస్తుండడంతో ప్రైవేట్ వ్యాపారులు మరికొంత ఎక్కువ ధర చెల్లించి పత్తి కొనుగోలు చేస్తారని ఆశించిన రైతులకు ఈ సీజనలో నిరాశే మిగులుతున్నది. ఈ పరిస్థితిని ఆసరాగా చేసుకొని జిన్నింగ్ మిల్లుల యజమానులు తేమ పేరిట కొంత ధర తగ్గిస్తూ రంగు మారిందని మరికొంత కోత విధిస్తూ కనీస మద్దతు ధర కంటే వేయి నుంచి రెండు వేల రూపాయల తక్కువ ధర చెల్లిస్తూ రైతులను నిలువునా ముంచుతున్నారు.

### జిల్లాలో 50వేల ఎకరాల్లో పత్తి సాగు

జిల్లాలో ఈ ఖరీఫ్ సీజనలో రైతులు సుమారు 50వేల ఎకరాల్లో పత్తి పంట సాగు చేశారు. ఎకరానికి 10 నుంచి 12 క్వింటాళ్ల దిగుబడి వస్తుందని అంచనా వేసి ఆ మేరకు పత్తి కొనుగోళ్ల కోసం జిన్నింగ్ మిల్లులను ఎంపిక చేశారు. జిల్లావ్యాప్తంగా 13 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు. 8 నుంచి 12శాతం తేమ ఉన్న పత్తికి క్వింటాల్‌కు 8,110 రూపాయల కనీస మద్దతు ధర చెల్లించి సీసీఐ కొనుగోలు చేపట్టింది. ప్రతి సంవత్సరం సీసీఐ పత్తి కొనుగోలు కేంద్రాలను అక్టోబరు మొదటి వారంలోనే ప్రారంభిస్తుంది. ఈసారి వర్షాల కారణంగా ఈ కేంద్రాలు ఆలస్యంగా ప్రారంభమయ్యాయి. అకాల వర్షాల కారణంగా పత్తిలో తేమశాతం ఎక్కువ ఉందని కొనుగోళ్లు ఆలస్యంగా ప్రారంభించారు. అంతేకాకుండా తేమ ఎక్కువ ఉన్న పత్తి రంగు మారుతుందని భావించి కొనుగోళ్లు ముమ్మరం చేయలేదు. సీసీఐ ఎకరాకు ఒక్కో రైతు నుంచి 12 క్వింటాళ్ల పత్తిని కొనుగోలు చేసేది. దీనితో సగటు దిగుబడి మొత్తం సీసీఐ కొనుగోలు చేసే నేపథ్యంలో రైతులు కనీస మద్దతు ధర పొందే అవకాశముండేది. ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన తొలి రోజుల్లో ఎకరాకు 12 క్వింటాళ్ల చొప్పున పత్తిని కొనుగోలు చేసినా ఇప్పుడు తాజాగా 7 క్వింటాళ్లు మాత్రమే కొనుగోలు చేసేందుకు సీసీఐ ఉత్తర్వులు జారీ చేసింది. దీనితో రైతులు ఒక్కో ఎకరంలో పండిన పత్తి పంటను 3 నుంచి 5 క్వింటాళ్ళ మేరకు ప్రైవేట్ జిన్నింగ్ మిల్లుల యజమానులకు తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తోంది. దీంతో రైతులు ఎకరంపై 6 నుంచి 10వేల రూపాయల మేరకు నష్టపోతున్నారు.

### తేమ శాతం రాక ఇబ్బందులు

కపాస్ కిసాన యాప్ ద్వారా స్లాట్ బుక్ చేసుకొని రైతులు తమ పత్తిని తీసుకొని కొనుగోలు చేసే జిన్నింగ్ మిల్లుకు తీసుకొని వెళ్తుండగా తేమశాతం ఎక్కువ ఉందని దానిని కొనడానికి అంగీకరించక పోవడంతో విధిలేక వారికే తక్కువ ధరకు అమ్ముకోవలసి వస్తున్నది. చాలా మంది రైతులు యాప్‌లో స్లాట్ బుక్ చేసుకునే అవకాశం లేక ఇదంతా సమస్య ఏమిటని ప్రైవేట్‌లోనే అమ్ముకుని నష్టపోతున్నారు. వ్యవసాయాధికారుల నిర్లక్ష్యం మూలంగా సాగు చేసిన పత్తి విస్తీర్ణం తక్కువ నమోదు కావడంతో ఎక్కువ పంట కొనుగోలు చేయడానికి సీసీఐ అంగీకరించకపోవడంతో రైతులు జిన్నింగ్ మిల్లులకు అమ్ముకుని నష్టపోతున్నారు. ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర క్వింటాల్‌కు 8,110 రూపాయలు ఉండగా ప్రైవేట్‌లో 5,500 నుంచి 6,000 రూపాయల వరకు మాత్రమే చెల్లిస్తుండడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇప్పటికే పత్తి కొనుగోళ్ల విషయంలో రైతులు తీవ్ర సమస్యలు ఎదుర్కొంటుండగా జిన్నింగు మిల్లుల యజమానులు తమ సమస్యలు పరిష్కరించకపోతే సోమవారం నుంచి నిరవధికంగా పత్తి కొనుగోళ్లు నిలిపివేస్తామని ప్రకటించారు. వీరు ఈ నెల 6 నుంచే కొనుగోళ్లు బంద్ చేస్తామని ప్రకటించినప్పటికీ మార్కెటింగ్ శాఖ ప్రిన్సిపాల్ సెక్రటరీ అందుబాటులో లేని కారణంగా సోమవారం వరకు వేచి చూస్తామని చెబుతున్నారు.